క్లుప్తంగా

'బాలయేసు'లో టీఎస్ అవతరణ వేడుకలు



దేవరుప్పుల : స్థానిక బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు ప్రదర్శనలు చేపట్టారు. పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ ఆవశ్యకతపై ప్రతి విద్యార్థి గుర్తెరిగి మార్గదర్శకులుగా నిలువాలన్నారు. ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేష్, పీఈటీ కృష్ణ పాల్గొన్నారు.

ఆదుకుంటాం

దేవరుప్పుల : రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం పొందిన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం జనగామ ఏరియా ఆస్పత్రిలో మొండ్రాయి దుర్గమాత ఉత్సవాలకు వెళ్లివస్తూ వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన దుద్దుల ఎర్ర నర్సయ్య(కామారెడ్డిగూడెం), మంద ఉప్పలయ్య (దేవరుప్పుల) మృతదేహాలను పరిశీలించి ఆ కుటుంబాలను పరామర్శించారు. మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేశం, మండల నాయకులు ఉన్నారు.

5న టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభలు

జనగామ రూరల్: టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ద్వితీయ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బొల్లు ఎల్లారెడ్డి, కార్యదర్శి ఎస్.భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో ఉంటాయని అన్నారు. మహాసభలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, గౌరవ అతిథులుగా ఏపీ ప్రభుత్వ సలహాదారులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్షుడు నంగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు దొంతు రమేష్ హాజరవుతున్నార ని తెలిపారు. జర్నలిస్టులు అధికసంఖ్యలో హా జరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

జనగామ : తెలంగాణ సాంస్కృతి సారథి ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర సంఘ ప్రతినిధులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్యకు శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కళాకారులు గట్టగల్ల సంజీవ, బానోతు గణేష్, జనగామ శంకర్, సాంబయ్య, సంపత్ కుమార్, పిన్నింటి రత్నం, శ్రీనివాసులు ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

బచ్చన్నపేట : ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని కేసిరెడ్డిపల్లిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన అజయ్‌రెడ్డి నాలుగెకరాల వరి పొలంలోని గడ్డిని మిషన్‌తో కట్టలను కట్టించి ఒక చోట వాముగా పేర్చాడు. శుక్రవారం ఉదయం ప్రమాదశాత్తు గడ్డివాముకు నిప్పంటుకొని వాము మొత్తం దగ్ధమైంది. దాదాపు రూ. 50 వేల నష్టం వాటిల్లిందని అన్నారు.

క్రీడలతో జీవనోపాధి

బచ్చన్నపేట : ఆటలను నేర్చుకొని ప్రతి ఒక్కరూ జీవనోపాధిని పొందాలని సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువుల సంతలో పెద్దమ్మ గుడి వద్ద తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన కోలాటం శిక్షణా శిబిరంలో పలువురు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగిడి సిద్ధులు, ఎనుగుల కనుకయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, అల్వాల ఎల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



జఫర్‌గఢ్ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. జోడో యాత్రలో భాగంగా మండలంలోని తిడుగు గ్రామం నుంచి బొల్లెపల్లి కృష్ణ పార్టీ కార్యకర్తలతో కలిసి పాదయాత్రను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాగరం గ్రామం మీదుగా కోనాయిచలం గ్రామం వరకు వారు జోడో యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పట్టపూరి సదయ్యగౌడ్, నాయకులు బేతి జైపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, ఉమాఠాకూర్, తిరుపతిరెడ్డి, కైరిక మల్లయ్య పాల్గొన్నారు.



జనగామ : మున్సిపల్ కార్యాలయంలో..



జనగామ: ఎంసీహెచ్‌లో వైద్యులు, సిబ్బందితో ..



జనగామ: పొన్నాల క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ

వాడవాడలా దశాబ్ది వేడుకలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం జనగామ పట్టణంలో, జనగామ రూరల్, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, లింగాలఘణపురం, రఘునాథపల్లి, పాలకుర్తి, నర్మెట, దేవరుప్పుల, తరిగొప్పుల, కొడకండ్ల మండల కేంద్రాల్లో, వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయ అధికారి రవీంద్రశర్మ జాతీయ జెండాను ఎగుర వేయగా, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, పీడీఎం సుచరిత, ఏడీఎం, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు. యశ్వంతాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. మునిసిపల్‌లో చైర్‌పర్సన్ జమున, కమిషనర్ రజిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎంసీహెచ్‌లో వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ శాఖ కార్యాలయంలో చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్



జనగామ రూరల్ : మార్కెట్‌లో పాల్గొన్న చైర్మన్ బాల్దె సిద్దిలింగం



జనగామ: జిల్లా గ్రంథాలయ శాఖ ఆఫీస్‌లో..



జనగామ: జిల్లా కోర్టులో జెండా ఎగురవేస్తున్న ప్రధాన న్యాయమూర్తి



లింగాలఘణపురంలో..



స్టేషన్‌ఘన్‌పూర్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



చిల్పూరులో.. జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ



రఘునాథపల్లిలో..



జఫర్‌గఢ్‌లో ..



కొడకండ్ల: సొసైటీ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కేవీఆర్



దేవరుప్పులలో..



పాలకుర్తి : జెండావిష్కరిస్తున్న ఏఈఓ శ్రావణి



బచ్చన్నపేట : ఎంపీడీఓ కార్యాలయం వద్ద ..



తరిగొప్పులలో..



పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సోనియాగాంధీతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



స్టేషన్‌ఘన్‌పూర్ : కేక్ కట్‌చేస్తున్న చిరంజీవి



నర్మెట : జయశంకర్‌సార్ విగ్రహానికి కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తున్న ఎంపీపీ



లింగాలఘణపురం: సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ చేపూరి చిరంజీవి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సెంటర్ వద్ద శుక్రవారం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎల్లయ్య, కోటి, ఏలియా, పద్మ, పాపయ్య, శ్రీను, రామచంద్రం పాల్గొన్నారు.

సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని శివునిపల్లిలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ఆధ్వర్యంలో సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. నరేందర్ రెడ్డి, బొజ్జ సమ్మయ్యయాదవ్, నర్సింహారెడ్డి, రామ్మూర్తి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

టీడీపీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో శుక్రవారం జాతీయ జెండాను టీడీపీ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముంజ వెంకట్రాజ్యంగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పుట్ట రజనీకాంత్, గట్టు ప్రసాద్‌బాబు, ధర్మారెడ్డి, ఎల్లయ్య, యాకయ్య, కనుకచారి, రమేష్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ మనోహర్, ఎంపీటీసీలు బిక్షపతి, నర్సయ్య, పాల్గొన్నారు.

నర్మెట: తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ మురళి ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి, జయశంకర్ సార్ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు కొబ్బరినీళ్లతో అభిషేకాలు, కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల : మండలంలోని మైదం చెరువుతండాకు చెందిన ధరావత్ బాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీ నారాయణనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న గీత కార్మికుడి మృతి

చిల్పూరు: తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు వడ్లకొండ శ్రీను(45) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మండలంలోని కృష్ణాజీగూడెంకు శ్రీను గురువారం సాయంత్రం తాటిచెట్టుపై నుంచి పడడంతో ప్రమాదం జరిగింది.

జీ వై గిరి ఆశయాలు కొనసాగించాలి

జనగామ రూరల్ : అభ్యుదయ కవి జీ వై గిరి ఆశయాలను కొనసాగించాలని జీ వై గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో 20 వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాయన్న, శ్రీనివాస్, శ్రీశైలం, వైకుంఠం, మల్లయ్య, నగేష్, సుదర్శన్, విజయ, జమీలా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., L.L.B, Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon. Cell: 9848430926

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలకు సత్కారం



జనగామ: దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన వేడుకల్లో జిల్లా టీఎన్‌జీఓ యూనియన్ అధ్యక్షుడు ఖాజా షరీఫ్ ఆధ్వర్యంలో సన్మానసభ నిర్వహించారు. మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిలకు తలపాగా, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు రాజనర్స య్య, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, ఉప్పలయ్య, నదీమ్, సాజి, శ్రీధర్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు

చిల్పూరు: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం హోమం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అర్చకులు శిల్పి ప్రభాకర్, భద్రకాళి శేషు, గణేష్, బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ వేద మంత్రాల మధ్య హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగిటి లింగయ్య, దారం వెంకటయ్య, దారం రాజన్‌బాబు, గౌడుగు కొంరయ్య, వెంకన్న, బొందయ్య, రాజేష్, కోటేశ్వర్, జంగిటి కుమార్, పిట్టల రవి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి ఓ గీత కార్మికుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. రఘునాథపల్లికి చెందిన గీత కార్మికుడు పూజారి భిక్షపతి రోజుమాదిరిగా ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకు జారి కిందపడ్డాడు. తోటి గీత కార్మికులు గుర్తించి వెంటనే భిక్షపతిని వరంగల్ ఆస్పత్రికి తరలించారు. భిక్షపతిని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు నాగేష్ ప్రభుత్వాన్ని కోరారు.













సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి.సత్యం (S.R) : 8008671692 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191